


# వార్త మిర్రర్

మంగళవారం,
అక్టోబరు 25, 2022

తెలుగు దినపత్రిక

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 6 | వెల 4/-








# నేడే సూర్యగ్రహణం.. తెలుగు రాష్ట్రాల్లో ఆలయాల మూసివేత



హైదరాబాద్ : ఇవాళ సాయంత్రం పాక్షిక సూర్యగ్రహణం ఏర్పడుతుండటంతో.. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని ఆలయాలను మూసివేయనున్నారు. సూర్యగ్రహణం సాయంత్రం 4:29 గంటలకు ప్రారంభమై సాయంత్రం 5:42 గంటలకు ముగుస్తుంది. అంటే దాదాపు 1:15 నిమిషాల పాటు గ్రహణం భారతదేశంతోపాటు ఇది ఐరోపా, ఆఫ్రికా ఖండంలోని ఈశాన్య భాగం, ఆసియాలోని నైరుతి భాగం, అట్లాంటిక్‌లో కూడా కనిపిస్తుంది. యాదాద్రి ఆలయాన్ని ఇవాళ ఉదయం 8:50 నుంచి రేపు ఉదయం 8 గంటల వరకు మూసివేయనున్నారు. నేడు జరిగే నిత్య, శాశ్వత కల్యాణం, శాశ్వత బ్రహ్మోత్సవం రద్దు చేశారు. రేపు నిర్వహించాల్సిన శత ఘటాభిషేకం, సహస్ర నామార్చన, సుదర్శన నరసింహ హోమం రద్దు చేశారు. రేపు ఉదయం 10:30 నుంచి భక్తులకు దర్శనానికి అనుమతించనున్నారు. భద్రాద్రి రామాలయాన్ని ఇవాళ ఉదయం 10 నుంచి రాత్రి 7 గంటల వరకు మూసివేయనున్నారు.వేములవాడలో రాజన్న ఆలయాన్ని కూడా మూసివేయనున్నారు. సుప్రభాత సేవ తర్వాత రాజన్న ఆలయంతో పాటు అనుబంధ ఆలయాలను మూసివేస్తారు. సాయంత్రం 5:35 గంటల తర్వాత సంప్రోక్షణ, పూజాది కార్యక్రమాల అనంతరం భక్తులకు దర్శనం కల్పిస్తారు. జగిత్యాలలో కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయాన్ని మూసివేయనున్నారు. గ్రహణం ముగిసిన తర్వాత ఆలయ సంప్రోక్షణ కార్యక్రమం నిర్వహిస్తారు అనంతరం తిరుమంజనం నిర్వహించి, భక్తులకు సర్వ దర్శనానికి అనుమతిస్తారు. ధర్మపురి ఆలయాన్ని నిత్యారాధన, నివేదన అనంతరం మూసివేయనున్నారు. అలంపూర్ జోగులాంబ ఆలయాన్ని కూడా మూసివేయనున్నారు. ఉదయం 8 నుంచి రాత్రి 8 గంటల వరకు ఆలయాన్ని మూసివేస్తారు. ఆలయంలో నిర్వహించాల్సిన చండీ హోమాన్ని రద్దు చేశారు. వరంగల్‌లో భద్రకాళి అమ్మవారి, హనుమకొండలో వేయి స్తంభాల గుడిని ఉదయం 9 గంటలకే మూసివేయనున్నారు. రేపు ఉదయం సంప్రోక్షణ తర్వాత భక్తుల దర్శనాలకు అనుమతిస్తారు. తిరుమలలో ఉదయం 8 నుంచి రాత్రి 7:30 గంటలకు వరకు శ్రీవారి ఆలయ తలుపులు మూసివేయనున్నారు. అన్ని ప్రత్యేక దర్శనాలను టీటీడీ రద్దు చేసింది. ఆలయ సంప్రోక్షణ అనంతరం భక్తుల దర్శనానికి అనుమతి ఇవ్వనున్నారు. ఇవాళ ఉదయం 11 గంటలకు కనకదుర్గమ్మ ఆలయ తలుపులు మూసివేయనున్నారు. రేపు ఉదయం 6 గంటలకు దేవతామూర్తులకు స్నపనాభిషేకాలు నిర్వహించి, ఆలయాన్ని తెరవనున్నారు. రేపు ఆలయంలో అర్చన, మహానివేదన, హారతి కార్యక్రమాలను నిర్వహించనున్నారు. రేపు మధ్యాహ్నం 12 గంటల నుంచి భక్తుల దర్శనానికి అనుమతి ఇవ్వనున్నారు. విశాఖ సింహాచలం, శ్రీకాకుళం అరసవల్లి ఆలయాలను కూడా మూసివేయనున్నారు.





## చీకటిని పారద్రోలి వెలుగునిచ్చే దీపావళి: మంత్రి హరీశ్

హైదరాబాద్: ప్రజలందరికి మంత్రి హరీశ్ రావు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. చీకటిని పారద్రోలి వెలుగునిచ్చే దీపావళి పర్వదినం ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. అందరికి అన్నింటా శుభం జరగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాని ట్వీట్ చేశారు. 'చీకటిని పారద్రోలి వెలుగునిచ్చే దీపావళి పర్వదినం ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలి. లక్ష్మీ నారాయణుని అనుగ్రహముతో అందరికి అన్నింటా శుభం జరగాలి. ప్రజలందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు.' అని ట్విట్టర్ వేదికగా మంత్రి హరీశ్ రావు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. చీకటిని పారద్రోలి వెలుగునిచ్చే దీపావళి పర్వదినం ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలి. లక్ష్మీ నారాయణుని అనుగ్రహముతో అందరికి అన్నింటా శుభం జరగాలి. ప్రజలందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు











## ఈ దీపావళి పండుగ ప్రగతి కాంతులు నింపాలి: కేటీఆర్

హైదరాబాద్: దీపావళి పండుగ సందర్భంగా ప్రజలందరికీ మంత్రి కేటీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా, చీకట్లను పారద్రోలి వెలుగులను నింపే పండుగగా దేశ ప్రజలు జరుపుకొంటున్న ఈ దీపావళి పండుగ మనందరి జీవితాల్లో ప్రగతి కాంతులు నింపాలని ఆకాంక్షించారు. అందరూ సురక్షితంగా, ఆనందోత్సాహాలతో పండుగను జరుపుకోవాలన్నారు.













# డాలర్ బలోపేతం..
# ఈక్విటీ మార్కెట్ల నుంచి రూ.6000 కోట్ల ఎఫ్‌పీఐలు ఔట్

ఫారెక్స్ మార్కెట్‌లో అమెరికా డాలర్‌పై రూపాయి పతనం కావడంతో విదేశీ పోర్ట్ ఫోలియో ఇన్వెస్టర్ల (ఎఫ్‌పీఐ) సెంటిమెంట్ బలహీన పడింది. దీంతో ఈ నెలలో ఇప్పటి వరకు దేశీయ స్టాక్ మార్కెట్లలో ఎఫ్ఐఐలు రూ. 6,000 కోట్ల విలువైన ఈక్విటీలను విక్రయించారు. దీంతో ఈ ఏడాది ఇప్పటి వరకు రూ. 1.75 లక్షల కోట్ల విదేశీ పోర్ట్‌పోలియో ఇన్వెస్టర్ల (ఎఫ్‌పీఐ) పెట్టుబడులు తరలి వెళ్లాయి. ఉక్రెయిన్‌పై కొనసాగుతున్న రష్యా యుద్ధం, ఆకాశాన్నంటే రీతిలో పెరిగిపోతున్న ధరలు, ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేయడానికి వడ్డీరేట్లను ఆర్బీఐ పెంచే అవకాశాలు ఉన్నందున ముమ్ముందు కూడా విదేశీ పోర్ట్‌ఫోలియో పెట్టుబడులు తరలి వెళతాయని కొటక్ సెక్యూరిటీస్ రిటైల్ ఈక్విటీ రీసెర్చ్ హెడ్ శ్రీకాంత్ చౌహాన్ అంచనా వేశారు. డాలర్‌పై రూపాయి విలువ బలోపేతం అయితే తిరిగి విదేశీ ఇన్వెస్టర్లు తిరిగి ఈక్విటీ మార్కెట్లలో షేర్లు కొనుగోలు చేయొచ్చు. అయితే, ఇదంతా అమెరికా ద్రవ్యోల్బణం, ఫెడ్ రిజర్వ్ ద్రవ్య పరపతి సమీక్షపై ఆధార పడి ఉంటుందని జియోజిట్ ఫైనాన్సియల్ సర్వీసెస్ చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ స్ట్రాటర్జిస్ట్ వీకే విజయకుమార్ చెప్పారు. స్టాక్ మార్కెట్లలో లభించిన డేటా ప్రకారం ఈ నెల 21 వరకు విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు (ఎఫ్‌పీఐ) రూ. 5,992 కోట్ల విలువైన షేర్లు విక్రయించారు. అమెరికా ఫెడ్ రిజర్వు 75 బేసిక్ పాయింట్లు వడ్డీరేట్లు పెంచడంతో సెప్టెంబర్‌లో రూ.7600 కోట్ల విలువైన షేర్లు విక్రయించారు. అంతకుముందు జూలైలో రూ.5000 కోట్లు, ఆగస్టులో అత్యధికంగా రూ. 51,200 కోట్ల విలువైన షేర్లు విక్రయించారు. గతేడాది అక్టోబర్ నుంచే దేశీయ స్టాక్ మార్కెట్లలో ఎఫ్‌పీఐల వాటాల విక్రయం మొదలైంది.



# క్రెడిట్ స్కోర్ ఎంతకీ పెరగట్లేదా? ఈ తప్పులు చేస్తున్నారేమో చెక్ చేసుకోండి

ఏ రుణం తీసుకోవాలంటే క్రెడిట్ స్కోరు కీలకమనే విషయం చాలామందికి తెలిసే ఉంటుంది. అయితే, రుణం తీసుకునేవరకూ చాలామంది ఈ క్రెడిట్ స్కోర్ విషయాన్ని అస్సలు పట్టించుకోరు. కార్డు బిల్లులను సమయానికి కట్టకపోయినా, క్రెడిట్ కార్డు పరిమితిని ఎక్కువసార్లు గరిష్ఠంగా వాడుకున్నా.. మన క్రెడిట్ స్కోరుపై ప్రభావం పడుతుంది. అయితే, చాలా చిన్న కారణాలకూ క్రెడిట్ స్కోర్ తగ్గడమంటూ ఏమీ ఉండదు. ఇంతకీ, క్రెడిట్ స్కోరుపై ప్రభావం పడే అంశాలేమిటంటే.. రుణం తీసుకుని మొత్తం కట్టేసిన తర్వాత, పూర్తిగా క్లోజ్ చేయాలి. అప్పుడు బ్యాంకులు లేదా ఆర్థిక సంస్థలు ఆ రుణాన్ని సెటిల్డ్ లేదా అకౌంట్ సోల్డ్ అనే కేటగిరిగా పరిగణిస్తాయి. ఒకవేళ రుణం కాస్త పెండింగ్ ఉన్నా, ఆ ఖాతాకు సంబంధించి నెగటివ్ ముద్రవేస్తారు. ఇలా, ఒక ఖాతా లేదా ఒకటి కంటే ఎక్కువ నెగటివ్ ఖాతాలుంటే క్రెడిట్ రిపోర్టు ఆ అంశాన్ని పరిగణలోకి తీసుకుంటుంది.

**రుణ విచారణలు**

బ్యాంకుల్లో రుణాల కోసం ప్రయత్నించినప్పుడు అవి మీ ప్రొఫైల్ గురించి క్రెడిట్ స్కోరు అందించే సంస్థల వద్ద విచారిస్తాయి. కొంతమంది అవసరం లేకపోయినా ఎక్కువ క్రెడిట్ కార్డులు, వివిధ బ్యాంకుల్లో రుణాల కోసం ప్రయత్నిస్తారు. ఎక్కువ అప్పులు తీసుకుని మంచి లైఫ్ స్టయిల్ కోసం ప్రయత్నిస్తుంటారు. ఇలా ఎక్కువ రుణాలు తీసుకుంటే అది క్రెడిట్ స్కోరుపై రుణాత్మక ప్రభావం చూపుతుంది. ఎక్కువ రుణ విచారణలు చేసినవారి విషయంలో క్రెడిట్ స్కోరు మీద పది శాతం ప్రభావం చూపుతుంది. మీకు అక్కర్లేకపోయినా, ఆఫర్లు, తక్కువ వడ్డీ రేట్లు చూసి రుణ దరఖాస్తులు చేశారా?




అయితే, ఇది మీకు ప్రమాదమే. ప్రస్తుతం ఒక క్రెడిట్ కార్డు ఉంటే చాలు.. కంపెనీలు లేదా ఆర్థిక సంస్థలు మరో క్రెడిట్ కార్డును ఇచ్చేందుకు లేదా వ్యక్తిగత రుణం అందించేందుకు మీ చుట్టూ తిరుగుతాయి. అయితే, క్రెడిట్ కార్డు లేదా రుణ దరఖాస్తు తిరస్కరణకు గురైనట్లయితే, అది క్రెడిట్ స్కోరు మీద ప్రతికూల ప్రభావం పడుతుంది.

# ఆసియాలోనే అతిపెద్ద పారిశ్రామిక వాడ మునుగోడులో

హైదరాబాద్ : ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో, తెలంగాణ పారిశ్రామికవేత్తల సమాఖ్య భాగస్వామ్యంలో స్థానిక యువతకు ఉపాధి అందించే సంకల్పంతో ఆసియాలోనే అతి పెద్ద పారిశ్రామికవాడ మునుగోడు నియోజకవర్గంలోని దండు మల్కాపూర్‌లో 2019లోనే టీఆర్ఎస్ ప్రభుత్వం నెలకొల్పిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. సుమారు 35 వేలమంది స్థానిక యువతకు ఉపాధిని అందించే ఈ గ్రీన్ ఇండస్ట్రియల్ పార్కులో ఫుడ్ ప్రాసెసింగ్, టాయ్ పార్కు కూడా వస్తోందన్నారు. స్థానిక యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ కూడా శరవేగంగా నిర్మాణం అవుతోందని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రభుత్వరంగంలో శరవేగంగా ఉద్యోగాల భర్తీ, గ్రామీణరంగంలో వ్యవసాయం, అనుబంధ రంగాల్లో ఉపాధి కల్పన చేస్తూ, మరోవైపు ప్రైవేటు రంగంలో కూడా వేలాది పరిశ్రమల స్థాపన ద్వారా లక్షలాది యువతకు ఉద్యోగాలు వచ్చేలా కృషిచేస్తున్న టీఆర్ఎస్ సర్కారుకు యువత అండగా నిలబడాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.





# చెడుపై మంచి సాధించిన విజయమే దీపావళి పండుగ

సంస్థాన్ నారాయణపూర్, వార్త మిర్రర్ : చెడుపై మంచి సాధించిన విజయం దీపావళి పండుగ సందర్భంగా దీపావళి వేడుకలు. నారాయణపురం గ్రామంలో గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి మహిళలు ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్నారులు బాణాసంచా కాలుస్తూ పండుగను ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు.





## బోన్స్వాడ దేశ రాయబారి ఉదయ్ సాగర్ ను సన్మానించిన సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సాగర్

యాదాద్రి వార్త మిర్రర్ : సుప్రీంకోర్టు తెలంగాణ ప్రభుత్వ న్యాయవాదిగా బోన్స్వాడ దేశం రాయబారిగా. విధులు నిర్వహిస్తున్న ఉదయ్ సాగర్ ని మర్యాదపూర్వకంగా కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సాగర్ ముత్యాల హరి కిషన్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు మోడల రవి సాగర్ దిండి చెన్నయ్య ఈ కార్యక్రమంలో హైకోర్టు ప్రభుత్వ న్యాయవాది అభయ్ కుమార్ బిల్డర్ శ్రీనివాస్ పాల్గొన్నారు



## బిజెపిలో చేరిన వడ్డేపల్లి రాజేశ్వరరావు శుభాకాంక్షలు తెలియజేసిన నామాల శ్రీనివాస్ నేత

రంగారెడ్డి జిల్లా. హస్తినాపురం వార్త మిర్రర్ అక్టోబర్ 24.ఈరోజు కీర్తిశేషులు వడ్డేపల్లి నర్సింగరావు అన్నగారి కుమారుడు, వ్యాపారవేత్త ప్రముఖ సంఘ సేవకులు, తిరుమల తిరుపతి దేవస్థానం అడ్వైజరీ బోర్డు వైస్ ప్రెసిడెంట్ వడ్డేపల్లి రాజేశ్వరరావు ఢిల్లీలో భూపేందర్ యాదవ్ తరుణ్ చూక్ సమక్షంలో బిజెపి పార్టీలో చేరిన సందర్భంగా వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి,దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపి మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు నామాల శ్రీనివాస్ నేత మాట్లాడుత బిజెపి లో చేరడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ బిజెపి సీనియర్ నాయకులు భోములే శంకర్ జీ ,చిన్న పుల్లయ్య, వేణు గోపాల్ వడ్డేపల్లి రాజేశ్వరరావు వరద చిన్న పుల్లయ్య నకీర్త వేణుగోపాల్ యాదవ్ మరియు కార్యకర్తలు అభిమానులు పాల్గొనడం జరిగింది.



## చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న తీగల కృష్ణారెడ్డి

రంగారెడ్డి జిల్లా. హస్తినాపురం వార్త మిర్రర్ అక్టోబర్ 24 ఈరోజు మహేశ్వరం నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు తీగల కృష్ణారెడ్డి దీపావళి పండుగ పర్వదిన సందర్భంగా చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు



## శ్రీనివాస కాలనీలో ఘనంగా దీపావళి సంబరాలు

హయత్ నగర్ వార్త మిర్రర్ : హయత్ నగర్ శ్రీనివాస కాలనీలో దీపావళి ఘనంగా జరుపుకున్నారు పిల్లలు పెద్దలు పటాకులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు



## గట్టుప్పల మండల కార్యాలయంలో లక్ష్మీ దేవత పూజ

రంగారెడ్డి జిల్లా. హస్తినాపురం వార్త మిర్రర్ అక్టోబర్ 24. సోమవారం మునుగోడు ఉప ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి రాజగోపాల్ రెడ్డి గారి విజయాన్ని కా%శీ%క్షిస్తూ గట్టుప్పల మండల కార్యాలయం లో లక్ష్మీ దేవత పూజ కార్యక్రమం నిర్వహించటము జరిగింది. అనంతరం దీపావళి వేడుకలు నిర్వహించి బాణాసంచ కాల్చారు ఈ కార్యక్రమంలో బీజేపీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మార్మోగిన టపాకాయల ధరల మోత




వచ్చిందే ఛాయిస్ అన్నట్టుగా టపాకాయలు మండిపోతున్న ధరలు గత నాలుగు రోజులుగా టపాకాయలు అమ్మకం దారులు దీపావళి నమస్కరించుకొని టపాకాల పైన ధరలతో ప్రజలను పంచుతున్నారని పట్టణ ప్రజలు వాపోతున్నారు ఒక వెయ్యి రూపాయలు తీసుకుపోయిన కనీసం క్యారీ బాగు కూడా నిండటం లేదు అని ప్రజలు వాపోతున్నారు. ప్రజలు ఇబ్బంది పడుతున్నారు మరొకపక్క కేజీ లెక్కలు అమ్మడం వింతగా అనిపిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తర్వాత చూసుకుంటే రెండు రోజుల క్రితం డీలర్ సైతం నో స్టాక్ బోర్డులు పెట్టి చేతులెత్తేశారు. చిన్న దుకాణంలో అమ్మతో ఇలా దోచుకుంటున్నారు, ప్రజలు ఎవరికి చెప్పాలో ఏమి తేలక ప్రజలు తమ పిల్లల కోసం ఎంత రేటైనా సరే తీసుకొని తమ పిల్లలను సంతోష పరచడం కోసం వారు ఇబ్బందులు పడుతున్నట్లు తెలుస్తుంది. ఆఖరికి కిరాణం షాపుల్లో మహమ్మద్ లో సురసూర్ బత్తులతో పండుగను జరుపుకుంటున్నారు అంటే కొనలేని పరిస్థితిలో అధిగమించిన రేట్లు.

## రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రను విజయవంతం చేయాలి

### పటాన్ చెరు మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంల పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్



వార్త మిర్రర్ అక్టోబర్ 24 పటాన్ చెరు నియోజకవర్గం : తెలంగాణ లో కొనసాగుతున్న రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర వచ్చే నెల 2న పటాన్ చెరు నియోజకవర్గానికి చేరనున్న సందర్భంగా పటాన్ చెరు మండల నాయకులతో, కార్యకర్తలతో ఇస్నాపూర్ గ్రామంలోని బాలాజీ గార్డెన్స్ లో నిర్వహించిన సమావేశంలో పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ భారత్ జోడో యాత్రలో ప్రతీ ఒక్క పార్టీ నాయకుడు, కార్యకర్త భారీ సంఖ్యలో పాల్గొని పాదయాత్ర ను విజయవంతం చేయాలని, రారున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్, మండల్ అధ్యక్షుడు గడ్డం శ్రీశైలం, ఎంపీటీసీలు సరితా సుధాకర్ గౌడ్, మాధవి నరేందర్, హరిప్రసాద్, యాదగిరి, అంజిరెడ్డి, సునీత గోపాల్, శ్రీనివాస్, సంగారెడ్డి ఎస్ సి సెల్ ప్రెసిడెంట్ యాదగిరి, ఎస్ సి సెల్ కన్వీనర్ దండోర నరసింహ, ఇస్నాపూర్ సర్పంచ్ గడ్డం బాలమణి, క్యాసారం సర్పంచ్ పెంటయ్య, ఉప సర్పంచ్ శోభ క్రిష్ణ రెడ్డి, నాయకులు స్వాతి రాధాక్రిష్ణ, వెంకన్న, సామయ్య, రాజిరెడ్డి, శివనాదం, సంజీవ్ రెడ్డి, రవీందర్ రెడ్డి, అశోక్, నందీశ్వర్, విక్రమ్ గౌడ్, భుజంగారెడ్డి, రాజశేఖర్, సందీప్, స్వామి గౌడ్, భాస్కర్ రెడ్డి, గోపాల్ క్రిష్ణ, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ వినయ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రసవత్తరంగా సాగిన ఉమ్మడి నల్గొండ జిల్లా వాలీబాల్ టోర్నమెంట్

మిర్యాలగూడ వార్త మిర్రర్ : దీపావళి సందర్భంగా బి ఎల్ ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో రెండు రోజులుగా కొనసాగాయి. ఈ టోర్నమెంట్లో వివిధ ప్రాంతాల నుండి 23 టీములు ఈ క్రీడల్లో పాల్గొన్నాయి అని క్రీడా నిర్వాహకులు తెలిపారు. ఆదివారం జరిగిన పోటీలు రసవత్తరంగా జరిగాయి. ఈ ఫైనల్ పోటీలకు ముఖ్యఅతిథిగా మున్సిపల్ ఫ్లోర్లీడర్, సామాజికవేత్త బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ యువకులు చెడు వ్యసనాలకు బానిస లు కాకుండా క్రీడల్లో మక్కువ పెంచుకోవాలని క్రీడల్లో పాల్గొనటం తో ఆరోగ్యం బాగుండటం ఏ కాకుండా సామాజ అభివృద్ధికి యువకులు కృషి చేయాలని అన్నారు. వచ్చే సంవత్సరం రాష్ట్ర స్థాయిలో వాలీబాల్ పోటీలను నిర్వహిస్తామని అన్నారు. ఫైనల్ పోటీలో సూర్య టీం మిర్యాలగూడ, హుజూర్నగర్ జట్ల మధ్య జరిగిన పోటీలో 25u 21 25-18 పాయింట్లతో మిర్యాలగూడ జట్టు ట్రాఫి తో పాటు 30,000 వేల రూపాయల నగదు గెలుపొందారు. రెండవ స్థానంలో హుజూర్నగర్ 25000 మూడవ బహుమతి బి ఎల్ ఆర్ టీము 20వేల రూపాయలు నగదును గెలుచుకున్నాయి. ఈ కార్యక్రమంలో పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, మిర్యాలగూడ ఆర్టీసీ డిపో మేనేజర్ కే,పాల్, కౌన్సిలర్లు దేశిడి శేఖర్ రెడ్డి, జానీ,



ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు బెజ్జం సాయి వ్యాయామ ఉపాధ్యాయులు కె వెంకటేశ్వర్లు, బి, వెంకట రత్నం, క్రీడల నిర్వహకులు అశోక్ ,నాగరాజు, లక్ష్మణ్, పి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలకు అండగా ఎమ్మెల్యే కేపి వివేకానంద్

### కరెంటు షాక్ తో మృతి చెందిన బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే చొరవతో రూ.15 లక్షలు మంజూరు: చెక్కులు అందజేత



వార్త మిర్రర్ అక్టోబర్ 24 కుత్బుల్లాపూర్ నియోజకవర్గం : నిరుపేద కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఎమ్మెల్యే కేపి వివేకానంద్ అన్నారు. ఈ మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జగద్గిరిగుట్ట 126 డివిజన్ పరిధిలోని రాజీవ్ గృహకల్పకు చెందిన గూడెల్లి కవిత 32 ఓ కంపెనీలో పని చేస్తుండగా తేదీ 19-07-2021 నాడు ప్రమాదవశాత్తు కరెంటు షాక్ తో మరణించింది. సుభాష్ నగర్ 130 డివిజన్ పరిధిలోని సుభాష్ నగర్ కు చెందిన బెవర ఎర్రమ నాయుడు 38 ఎలక్ట్రీషన్ గా పని చేస్తుండగా తేదీ 26-03-2022 నాడు ప్రమాదవశాత్తు కరెంటు షాక్ తో మరణించాడు. గాజులరామారం 125 డివిజన్ పరిధిలోని రోడా మేస్త్రి నగర్-బికి చెందిన మహ్మద్ నాసిర్ (12) 10-03-2021 నాడు పతంగి మాంజ కొరకు వెళ్లి ప్రమాదవశాత్తు కరెంటు షాక్ తో మరణించాడు. నిరుపేదలు కావడంతో బాధిత కుటుంబాలు ఎమ్మెల్యే ని ఆశ్రయించారు. స్పందించిన ఎమ్మెల్యే దీనిపై ప్రత్యేక చొరవ చూపి విద్యుత్ శాఖ అధికారులతో చర్చించారు. వేర్వేరు ఘటనల్లో మరణించిన ఈ ఒక్కో కుటుంబానికి రూ.5 లక్షల చొప్పున మొత్తం రూ.15 లక్షలు ఎక్స్ గ్రేషియా ఇచ్చేలా అధికారులను ఒప్పించి బాధితకుటుంబాలకు అండగా నిలిచారు. మంజూరైన సదరు చెక్కులను ఈరోజు ఎమ్మెల్యే తన నివాసం వద్ద కార్యాలయంలో అందజేశారు. బాధిత కుటుంబాలు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విసి వేమారెడ్డి మరియు బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కోరిన కోరికలు తీర్చే కానుకుంట శ్రీ ఏక శీల వర సిద్ధివినాయక దేవాలయం

### ప్రత్యేక పూజలు చేసిన జంగాల అనిల్ రెడ్డి

వార్త మిర్రర్ అక్టోబర్ 24 గుమ్మడిదల మండలం : కానుకుంట గ్రామం కోరిన కోరికలు తీర్చే విశిష్టమైన శ్రీ ఏక శీల వర సిద్ధివినాయక దేవాలయం లో దీపావళి పండుగను ఘనంగా నిర్వహించి శ్రీ ఏక శిల వరసిద్ధి వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నారు, అనంతరం జంగాల అనిల్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ ఏక శిల వరసిద్ధి వినాయకుని కొలిచే వారికి కొంగు భారంగారమై ఉంటాడు కోరిన కోరికలు తీర్చే గణనాథుడు శక్తివంతమైన దేవుడని ప్రజలందరూ దర్శించుకోవాలని అన్నారు, అలాగే గుడి నిర్మాణం కోసం దాతలు సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో సాయి యాదవ్, మల్లేష్ యాదవ్, నవీన్ యాదవ్, ప్రవీణ్ రెడ్డి, యశ్వంత్ యాదవ్, హేమంత్ యాదవ్,హరీష్ యాదవ్, నవీన్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, భూపాల్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, ఈతరుళ్లు పాల్గోనారు







## వైఎస్ఆర్ టిపీ లో వివిధ పార్టీ నాయకులు చేరిక

వార్త మిర్రర్ కడ్తాల్ : రంగారెడ్డి జిల్లా కర్తాల్ మండలానికి చెందిన గోవిందపల్లి తండా మరియు గాన్గ్ మార్ల తండా గ్రామాలకు చెందిన ఇతర పార్టీల నాయకులు వైఎస్సార్ టిపి కర్తాల్ మండల అధ్యక్షుడు శేఖర్ నేత ఆధ్వర్యంలో జాన్య నాయక్ మరియు పూర్వ నాయక్ మరియు నిరంజన్ నాయక్ శ్రీను నాయక్ వైయస్సార్ టిపి పార్టీలో చేరడం జరిగింది ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలియజేశారు

## ఫ్లోరైడ్ భూతం బొమ్మను దహనం చేసి దీపావళి వేడుకలు జరుపుకున్న ఫ్లోరైడ్ బాధితులు

యాదాద్రి వార్త మిర్రర్ : మునుగోడు ఉప ఎన్నికల్లో దీపావళి వేడుకల్లో పాల్గొన్న .విప్ బాల్క సుమన్..వికలాంగులు సంస్థ చైర్మన్ వాసు దేవా రెడ్డి టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కర్నాటి విద్యాసాగర్. టిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి విష్ణు వర్ధన్ రెడ్డి.. ఫ్లోరైడ్ విముక్తి పోరాట సమితి అధ్యక్షుడు కంచుగట్ల సుభాష్.. వికలాంగులు జేఏసీ చైర్మన్ శ్రీనివాస్., విద్యావేత్త రమణ నాయక్ టిఆర్ఎస్వి నాయకులు రాజు టిఆర్ఎస్ కార్యకర్తలు.. పాల్గొన్నారు



# మునుగోడు ప్రజలకు డబ్బుపై ఆశలు?
# వాళ్లకు ముట్టేది ఎంత? అప్పచెప్పేది ఎంత..?

యాదాద్రి వార్త మిర్రర్ : మునుగోడు ఉప ఎన్నికల్లో పత్రికల్లో టీవీలలో ప్రతి ఓటర్కు 30000/ 40000/ ప్రతి ఓటర్ కి తులం బంగారం. అని టీవీలలో రకరకాల ప్రచారంలో వైరల్ గా మారుతున్న న్యూస్.లు ఓటుకు ప్రజలకు చేరేది ఎంత అనే క్లారిటీ ఇప్పటికీ లేదు. ఎంతిస్తారు అనేది ప్రధాన పార్టీల నాయకులకు అవగాహన లేదు. జనం ఓటుకి ఇంత వస్తుందని ఫిక్స్ అయినారు. ఓటర్కు ముట్టేది ఎంత. స్థానిక నాయకులు తినేది ఎంత ఇది ప్రజల్లో అయోమయంలో మునుగోడు నియోజకవర్గ ప్రజలు ఎదురుచూస్తున్న వైనం. ఏ పార్టీ అయినా తక్కువ అమౌంట్ తో ఓట్లు వేయమని అడుగుతే వ్యతిరేకించే స్థాయిలో ప్రజలు ఉన్నారు.? ప్రధాన పార్టీలు అంత డబ్బు అందజేయగలరా లేదనేది సందేహం. ? మునుగోడు ఉప ఎన్నిక వచ్చింది ఎలా వచ్చింది అనేది ప్రజలకు అనవసరం. మా ఓటు ఎవరికి వేయాలి. ? ఎంత ఇస్తారు అనేదే ఓటర్ల ఎదురుచూపులు? ఇది ప్రధాన పార్టీలకు పెద్ద సమస్య. రాష్ట్ర ప్రభుత్వం కానీ కేంద్ర ప్రభుత్వం గానీ చిక్కుల్లో పడ్డట్లే.









## తెలంగాణ రాష్ట్ర సర్కారుకు మునుగోడు ప్రజలు దిమ్మతిరిగే తీర్పును ఇవ్వండి: బిజెపి నేత ఉప్పల లింగస్వామి

యాదాద్రి వార్త మిర్రర్ :ఉప్పల లింగస్వామి సమక్షంలో బిజెపిలో చేరిక కార్య కర్తలతో. ఉప్పల లింగస్వామి మాట్లాడుతూ ఒక్క వ్యక్తిని ఓడించడానికి టిఆర్ఎస్ పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికార పార్టీ వ్యవస్థ మొత్తం అక్కడ ఎందుకు ప్రచా రానికి తిరుగుతున్నట్టని ప్రశ్నించారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీని ఎదుర్కోవడానికి బిజెపి పార్టీనే ప్రత్యామ్నాయమని బిజెపి అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మునుగోడు నియోజకవర్గంలో వ్యక్తిగతంగా ప్రజలకు ఎన్నో సహాయ సహకారాలను అందించారని ఓటు వేసి అతడిని ఆశీర్వదించాలని విన్నవించారు.




## మునుగోడు ప్రజలకు సేవ చేసే సేవకుడికి ఓటు వేయండి
### స్వతంత్ర అభ్యర్థి కందండి మణిపాల్ రెడ్డి

యాదాద్రి వార్త మిర్రర్ : మునుగోడు ఉప ఎన్నికల్లో ప్రజలకు సేవ చేసే ఒక సేవకు డికి ఓటు వేయండి మణిపాల్ రెడ్డి. టిఆర్ఎస్ బిజెపి అభ్యర్థులు వాళ్ళ వ్యాపారాల కోసమే సేవ చేస్తానని అభివృద్ధి చేస్తామని హామీలు ఇస్తున్నారు వాళ్ళ సేవకులు కారని తెలుసుకోండి. మునుగోడు సమస్యలు తెలిసిన నేను మునుగోడు ప్రజల కోసం సమస్యల పరిష్కారం కోసం సేవకుడిగా పని చేస్తానని అన్నారు టిఆర్ఎస్ బిజెపి నాయకులు ప్రజల సొమ్మును విచ్చలవిడిగా ఖర్చు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు



## సగర ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించి సగరుల సమస్యలను అభ్యర్థుల దృష్టికి తీసుకువెళ్తా
### సగర సంఘం నాయకులు కల్లెట్ల మారయ్య

యాదాద్రి వార్త మిర్రర్ : మునుగోడు ఉప ఎన్నిక నేపథ్యంలో నియోజకవర్గంలోని సగర కుల సమస్యలను ప్రతి గ్రామానికి సగర కమ్యూనిటీ హాల్ నిర్మించాలని సగర బంధు ఏర్పాటు చేయాలని సగరులకు 50 సంవత్సరాలకే ఆసరా పింఛన్లు ఇవ్వాలని అనేక సమస్యలను ప్రధాన పార్టీల అభ్యర్థుల సమక్షంలో సగర ఆత్మీయ సమ్మేళనాలను నిర్వహించి ప్రధాన పార్టీ అభ్యర్థుల దృష్టికి. ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని అన్నారు కల్లెట్ల మారయ్య. ఈ కార్యక్రమంలో సగర సంగం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## టిఆర్ఎస్ పార్టీ గెలుపు లక్ష్యంగా ఎమ్మెల్యే దేవీ రెడ్డి సుధీర్ రెడ్డి ప్రచారం

రంగారెడ్డి జిల్లా. హస్తినాపురం వార్త మిర్రర్ అక్టోబర్ 24.ఈ రోజు మునుగోడు నియోజకవర్గం చౌటుప్పల్ మున్సిపాలిటీ 17-18 వ వార్డులో మునుగోడు ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా కారు గుర్తుకు ఓటు వేసి టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి భారీ మెజారిటీతో గెలిపించాలని స్థానిక తెరాస మరియు సి.పి.ఐ.నాయకులచే కలిసి ప్రచారం నిర్వహించిన ఎల్.బి.నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ ప్రజలకు అందజేస్తున్న సంక్షేమ పథకాలను వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ దామోదర్ రెడ్డి ,చౌటుప్పల్ తెరాస నాయకులు మరియు ఎల్.బి.నగర్ తెరాస నాయకులు పాల్గొన్నారు.

# కార్పొరెట్ కంపెనీలకు కొమ్ముకాస్తున్న నరెంద్రమోడీ
### టిపీసీసీ నాయకులు కేతావత్ భీల్యా నాయక్



మర్రిగూడ అక్టోబర్ 24 వార్త మిర్రర్ : మునుగోడు నియెజకవర్గం ఉప ఎన్నికల్లో భాగంగా మర్రిగుడ మండల పరిధిలో గల లెంకలపల్లి గ్రామం లో కాంగ్రెస్ నాయకులు టీపిసిసి మెంబర్ కెతావత్ బీల్యా నాయక్ దీపావళి పండుగ రొజున కూడ కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రచారం నిర్వహీస్తు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఓక్కొక్క దీపం వెలిగిస్తు చీకట్లను ప్రాలదోరినట్లు ఒక్కోక్క ఓట్లుతొ ఈ అవినీతి పరుల ను తరిమి వేయాలని తెలియజేశారు.కాంట్రాక్టర్లను తమ పార్టీ లొ చెర్చుకుంటు దేశ సంపదనంతా వారి పరం చేస్తు మౌలిక వసతులను ప్రయివెట్ పరం చేస్తున్నారని మండీ పడ్డారు..ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు దేవదాస్, యాదయ్య, మానుపాటి నర్సిహ్మా, కృష్ణయ్య, దాసరి వెంకన్న, మెతిరాం, జైపాల్ నాయక్, శ్రీకాంత్,మహీళ సొదరిలు తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడులో టిఆర్ఎస్ పార్టీ విజయం
### కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్
### కల్వకుర్తి ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే
### టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి విజయం ఖాయమని బాణాసంచారం కాలుస్తున్న ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 24 : మునుగోడు నియోజకవర్గంలో ప్రచారంలో భాగంగా టీఆరెఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపు తథ్యంగా దీపావళి పండుగ శు భాకాంక్షలు తెలిపి బాణాసంచా కాల్చిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఈ కార్యక్రమంలో ఆమనగల్ మార్కెట్ వైస్ చైర్మన్ గిరి యాదవ్ రైతు అధ్యక్షులు నిట్ట నారాయణ కౌన్సిలర్ సోనీ జయరాం రాధమ్మ వెంకటయ్య టిఆర్ఎస్ నాయకులు ఐలయ్య యాదవ్ సర్వే నాగేష్ ఎర్రన్న నిరంజన్ గౌడ్ బాలస్వామి రంజిత్ నరేందర్ బాలస్వామి నారాయణ కుమార్ పాల్గొన్నారు





## ప్రచారంలో దూసుకుపోతున్న కాంగ్రెస్ అభ్యర్థి స్రవంతి

రంగారెడ్డి అర్బన్ వార్తా మిర్రర్ అక్టోబర్ 24 : ఈరోజు జరిగిన ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాల్వాయి స్రవంతికి భారీ ఆదరణ లభిస్తుందని మాజీ డిసిసి కార్యదర్శినల్ల నరేందర్ రెడ్డి తెలియజేశారు. ఈరోజు చౌటుప్పల్ మండలం సింగరాయ చెరువు గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించామనీ ఏ గడపకు పోయినా కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని ప్రజలు పాల్వాయి స్రవంతిని దీవిస్తున్నారని నల్ల నరేందర్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో చప్పిడి దామోదర్ రెడ్డి బోరం వెంకటరెడ్డి యాట మంజుల యాట నాగరాజు యాట ముత్యాలు పగిళ్ల మల్లమ్మ యాట నరసింహ తదితరులు పాల్గొన్నారు

# మూడవ తేదీ మూడో నెంబర్ మూడవ ఆర్ ఉప ఎన్నికలు బిజెపికి కలిసివస్తాయి
### ఓటమి భయంతోనే టిఆర్ఎస్ క్యాబినెట్ మునుగోడు లో ప్రచారం
### బిజెపి నాయకులు ఉప్పల వెంకటేష్






సంస్థాన్ నారాయణపూర్, వార్త మిర్రర్ : మునుగోడు ఉప ఎన్నికల్లో రాజగోపాల్ రెడ్డి విజయాన్ని ఎవరు అడ్డుకోలేరని బిజెపి నాయకులు ఉప్పల వెంకటేష్ తెలిపారు. ఇప్పటికే ఉప ఎన్నికల్లో గెలుపొంది ఉత్సాహంతో ఉన్న బిజెపికి మునుగోడు ఉపఎన్నిక విజయంతో రెట్టింపు ఉత్సాహం వస్తుందని అన్నారు. గతంలో బిజెపి తరఫున గెలిచిన ఎమ్మెల్యేలు ఆర్ అక్షరాలతో ముగ్గురు ఉండగా మూడు తారీకు మూడో నెంబర్ సీరియల్ వచ్చిన బిజెపి అభ్యర్థి రాజగోపాల్ రెడ్డి ఎన్నికల్లో గెలుపొంది హైట్రిక్ సాధిస్తుందన్నారు. ఉప ఎన్నికలు బీజేపీకి అన్ని విధాల కలిసి వస్తున్నాయని అభివృద్ధి కోసం ఎమ్మెల్యే పదవిని త్యాగం చేసిన రాజగోపాల్ రెడ్డి వైపె ప్రజలు ఉన్నారని అన్నారు. ఓటమి భయంతోనే టిఆర్ఎస్ రాష్ట్ర క్యాబినెట్ మొత్తం మునుగోడులో ప్రచారం చేస్తున్నారని అయినా ఫలితం శూన్య మన్నారు. మూడవ తేదీ మూడో నెంబర్ మూడవ ఆర్ విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

## జనచైతన్య సైకిల్ యాత్ర చేస్తున్న టీ ప్రకాష్ను అభినందించిన మంత్రి ఎర్రబెల్లి

చండూరు: మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా భద్రాచలం పట్టణానికి చెందిన టీ ప్రకాష్ జన చైతన్య సైకిల్ యాత్ర చేస్తున్నారు. ఇప్పటికే మూడు మండలాల్లో ఆయన తన సైకిల్పై పర్యటించారు. ఇవాళ చండూరులో ఆయన జనచైతన్య సైకిల్ యాత్ర సాగుతున్నది. ఈ సందర్భంగా చండూరులో మైనారిటీల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న మంత్రి ఎర్రబెల్లి.. టీ ప్రకాష్ను పలకరించి అభినందించారు. ప్రజలను చైతన్య పరచడానికి టీ ప్రకాష్ కొంతకాలంగా చేస్తున్న సైకిల్ యాత్రా ప్రయత్నం అభినందనీయమని మంత్రి పేర్కొన్నారు. ప్రజల్లో టీఆర్ఎస్ పార్టీ పట్ల ఎంతో ప్రేమ ఉన్నదని చెప్పారు. టీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజల ఇంటి పార్టీ అని మంత్రి పేర్కొన్నారు.






# బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు భారీ షాక్

**"భారీగా టిఆర్ఎస్ పార్టీలో చేరిక"**

**మునుగోడులో గులాబీ జెండా ఎగరడం ఖాయం**

**22వేల కాంట్రాక్టు ఇస్తారనే బీజేపీలో చేరిన కోమటిరెడ్డి రాజగోపాల్**

**టిఆర్ఎస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్న మునుగోడు ప్రజలు**

**దేవరకొండ రమావత్ రవీంద్ర కుమార్**



నాంపల్లి అక్టోబర్ 24 వార్త మిర్రర్ : మునుగోడులో గులాబీ జెండా ఎగరడం ఖాయం అని టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు .సోమవారం నాంపల్లి మండలం వడేపల్లి గ్రామంలో భారీగా ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ గారి సమక్షంలో భారీగా టిఆర్ఎస్ పార్టీ లో చేరారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... వచ్చేనెల 3న జరుగనున్న మునుగోడు ఉపఎన్నికలో టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని నియోజకవర్గ ప్రజలను అభ్యర్థించారు. కాంట్రాక్టు కోసం కక్కుర్తి పడి బీజేపీలో చేరి మునుగోడు నియోజకవర్గ ప్రజలను మోసం చేసిన కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డికి ఉపఎన్నికల్లో ఓటర్లు తగిన బుద్ధి చెప్పాలని కోరారు. 22వేల కాంట్రాక్టు ఇస్తారనే కమిట్మెంట్ తో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బీజేపీలో చేరారని ఆయన ఆరోపించారు. ఉప ఎన్నికలో గెలిచేందుకు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి బరితెగింపునకు పాల్పడుతున్నారని విమర్శించారు. మునుగోడు ఉప ఎన్నికలో గెలిచేందుకు రూ. 500 కోట్లు ఖర్చు చేస్తానని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బీజేపీ పెద్దలకు చెప్పినట్టు సమాచారం ఉందని శుక్రవారం టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ మీడియాతో చిట్‌చాట్‌లో వెల్లడించారని అన్నారు. బీజేపీ ఎంత ఖర్చుపెట్టినా గెలవదని ఆయన చెప్పారు. మునుగోడులో టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపొందడం ఖాయమని, రెండు, మూడు స్థానాలకు కాంగ్రెస్, బీజేపీ మధ్య గట్టి పోటీ ఉందని ఆయన అన్నారు. టీఆర్ఎస్ సర్కారు ప్రవేశపెట్టి పకడ్బందీగా అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించి చైతన్యపర్చాలని పార్టీ శ్రేణులకు ఆయన దిశా, నిర్దేశం చేశారు. ఉపఎన్నికలో టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపు కోసం ప్రతీ కార్యకర్త క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. స్వలాభం కోసం ఆయన కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి పార్టీ మారారని విమర్శించారు.వ్యవసాయ రంగంలో అద్భుతాలను సృష్టించాలనే ఉద్దేశంతో కేసీఆర్ అనేక ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి అమలు చేస్తున్నారని అన్నారు. కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మునుగోడు నియోజకవర్గ టీఆర్ఎస్ ఇంఛార్జీ గా కొనసాగుతూ విశేష సేవలందిస్తున్నారని ఆయన తెలిపారు. రైతుల్లో నవచైతన్యానికి సీఎం కేసీఆర్ నాంది పలికారు. రైతు బంధు పథకం ద్వారా ప్రభుత్వం ఎకరాకు రూ.10వేలు పంట సాయం అందిస్తున్నదని రైతులను చైతన్యపరిచారు. అన్నదాత మృతి చెందిన వారం రోజుల్లో రైతు బీమా పథకం ద్వారా చనిపోయిన రైతు కుటుంబానికి సర్కారు రూ.5 లక్షలు అందజేస్తున్నదని గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. రైతులు పండించిన పంటకు మార్కెటింగ్, గిట్టుబాటు ధర కల్పించేందుకు కృషి చేశారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలనే సీఎం కేసీఆర్ ఆకాంక్షకు అనుగుణంగా వ్యవసాయ రంగానికి కీలకంగా మారనున్న సాగునీరు, విద్యుత్, పెట్టుబడి సాయం,విత్తనాలు, ఎరువుల సాయం తదితర అంశాలపై ముఖ్యమంత్రి కేసీఆర్ తో సుదీర్ఘంగా చర్చించి సమస్యల పరిష్కారంపై తనదైన ముద్ర వేశారు. మిషన్ భగీరథ పథకం ద్వారా అడుగంటిన 45వేల చెరువుల పునరుద్ధరణ కోసం కృషి చేశారు. 24 గంటల ఉచిత విద్యుత్ గురించి అన్నదాతల్లో చైతన్యం పెంచారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ ప్రాజెక్టులకు రూ.24,205 కోట్లు ఇవ్వాలని నితి అయోగ్ సిఫారసు చేసినా కేంద్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ టీఆర్ఎస్ పేరును భారత్ రాష్ట్ర సమితిగా రూపాంతరం చేశారు. దేశ రాజకీయాల్లో తెలంగాణ సీఎం కేసీఆర్ కీలక పాత్ర పోషించనున్నారని ఆయన తెలిపారు. ఉపఎన్నికలో టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపు కోసం ప్రతీ కార్యకర్త క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. స్వలాభం కోసం ఆయన కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి పార్టీ మారారని విమర్శించారు.వ్యవసాయ రంగంలో అద్భుతాలను సృష్టించాలనే ఉద్దేశంతో కేసీఆర్ అనేక ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి అమలు చేస్తున్నారని అన్నారు. కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మునుగోడు నియోజకవర్గ టీఆర్ఎస్ ఇంఛార్జీ గా కొనసాగుతూ విశేష సేవలందిస్తున్నారని ఆయన తెలిపారు.బిజెపి కి ఓటు వేస్తే, గ్యాస్ ధరలు, పెట్రోల్ ధరలు, నిత్యావసరాల ధరలు పెరుగుతాయి అని ఆయన తెలిపారు.16 లక్షల ఉద్యోగాలు దేశంలో ఖాళీ ఉన్నాయి.టిఆర్ఎస్ పార్టీ 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయడం జరిగింది అని ఆయన తెలిపారు.ఇచ్చిన మాట నిలబెట్టుకునే టిఆర్ఎస్ మధ్య, ప్రజల్ని మోసం చేసే బిజెపి మధ్య ఎన్నికలు అని ఆయన అన్నారు.రాజగోపాల్ రెడ్డి మోసం చేశారు, ఈసారి ప్రభాకర్ రెడ్డిని గెలిపించండి అని ఆయన కోరారు.కృష్ణా జలాలు తెచ్చి మునుగోడు ప్రాంతం సస్య శ్యామలం కావడం జరిగింది అని ఆయన అన్నారు.రైతుల్లో నవచైతన్యానికి సీఎం కేసీఆర్ నాంది పలికారు ముఖ్యమంత్రి కేసీఆర్ టీఆర్ఎస్ పేరును భారత్ రాష్ట్ర సమితిగా రూపాంతరం చేశారు. దేశ రాజకీయాల్లో తెలంగాణ సీఎం కేసీఆర్ కీలక పాత్ర పోషించనున్నారని ఆయన తెలిపారు. సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ ప్రకటన అనంతరం దేశ వ్యాప్తంగా చర్చ కొనసాగుతోందన్నారు. రాజకీయంలో పెను ప్రకంపనలు చోటు చేసుకున్నాయని ఆయన అన్నారు. ఇప్పటికే అనేక రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మాజీ సీఎంలు కేసీఆర్ కు మద్దతుగా నిలిచారని అన్నారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి,కదరీ అంజయ్య, రైతు బంధు అధ్యక్షుడు రవీందర్ రెడ్డి,సర్పంచ్ బుషిపాక లీలప్రియనగేష్,ఎంపీటీసీ బెక్కం రమేష్,గ్రామ శాఖ అధ్యక్షుడు జటాగోని శ్రీశేలం,మాజీ సర్పంచ్ వట్టికొడు సుధాకర్,చపాల యాదయ్య,నర్సింహ తదితరులు పాల్గొన్నారు.



## కాకతీయ మెగావస్త్ర పరిశ్రమను సందర్శించిన ఎమ్మెల్యే చల్లా

పరకాల : వార్త మిర్రర్ : పరకాల నియోజకవర్గంలోని గీసుగొండ,సంగెం మండలాల శివారులోని కాకతీయ మెగా వస్త్ర పరిశ్రమలో సోమవారం స్థానిక శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి పర్యటించారు. వస్త్ర పరిశ్రమలో నూతనంగా నిర్మాణం చేస్తున్న కైటెక్స్ కంపెనీ,వాటర్ పైప్ లైన్,వాటర్ టాన్క్ నిర్మాణ పనులను,220 కెవి సబ్ స్టేషన్ నిర్మాణ స్థలాన్ని మరియు టెక్స్ టైల్ పార్క్ లో భూములు కోల్పోయిన వారికి కేటాయించిన లే అవుట్ ప్లాట్ల ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంగెం, గీసుగొండ మండలాల ప్రజాప్రతినిధులు, తెరాస నాయకులు,కార్యకర్తలు,కైటెక్స్ కంపెనీ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలంగౌడ్

వార్త మిర్రర్ అక్టోబర్ 24 కుత్బుల్లాపూర్ నియోజకవర్గం : మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా చౌటుప్పల్ మండలానికి విచ్చేసిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్.





## బీజేపీ మాటలు నమ్మి మోసపోవద్దు: మంత్రి తలసాని

నాంపల్లి: మునుగోడు నియోజకవర్గంలోని ప్రజల సమస్యల పరిష్కారం టీఆర్ఎస్‌తోనే సాధ్యమవుతుందని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బీజేపీ మాటలు నమ్మి ప్రజలు మరోసారి మోసపోవద్దని సూచించారు. మునుగోడు నియోజకవర్గంలోని నాంపల్లి మండలంలో మంత్రి తలసాని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో రాజగోపాల్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపిస్తే మూడున్నరేండ్లలో ఒక్కసారి కూడా గ్రామాలవైపు చూడలేదని వివర్శించారు. నియోజకవర్గ అభివృద్ధి టీఆర్ఎస్ గెలుపుతోనే జరుగుతుందని చెప్పారు. పార్టీలతో సంబంధం లేకుండా సబ్బండ వర్గాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నదని వెల్లడించారు. గ్రామీణ కులవృత్తులకు చేయూతను అందిస్తున్నదని తెలిపారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలతో ఎలాంటి ప్రయోజనం లేదని విమర్శించారు. నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు.





## రాజగోపాల్ రెడ్డికి డిపాజిట్ కూడా దక్కదు : మంత్రి ప్రశాంత్‌రెడ్డి

నల్లగొండ : మునుగోడు ఉప ఎన్నికలో బీజేపీ అభ్యర్థి రాజగోపాల్ రెడ్డికి డిపాజిట్ కూడా దక్కదని మంత్రి ప్రశాంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ ఉప ఎన్నికలో టీఆర్ఎస్ పార్టీ భారీ మెజార్టీతో గెలువబోతుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి రెండోస్థానం దక్కే అవకాశం ఉందని మంత్రి ప్రశాంత్ రెడ్డి స్పష్టం చేశారు.చౌటుప్పల్ మండలం డీ నాగరామ్ గ్రామంలో యువజన సభ్యులు నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్‌కు ముఖ్య అతిథిగా మంత్రి ప్రశాంత్ రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ.. రాజగోపాల్ రెడ్డి స్వలాభం కోసమే అమ్ముడుపోయి, ఈ ఉప ఎన్నిక తీసుకొచ్చాడని ధ్వజమెత్తారు. మునుగోడు ప్రజలు ఆయనకు తప్పకుండా బుద్ధి చెప్తారని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందుతున్నాయి. అందుకే ప్రతి ఒక్కరూ టీఆర్ఎస్ పార్టీలో చేరి, కేసీఆర్‌కు అండగా నిలుస్తున్నారని చెప్పారు. రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్ సర్పంచ్‌లకు రూ. లక్షలు ఇచ్చి కొనుగోలు చేశారని మంత్రి ప్రశాంత్ రెడ్డి తెలిపారు.

## మునుగోడు ప్రచారంలో అమంగల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తోటగిరి యాదవ్



ఆమనగల్ వార్తా మిర్రర్ న్యూస్ అక్టోబర్ 24 : మునుగోడు నియోజకవర్గం లో ఇంటింటి ప్రచారం చేస్తున్న ఆమనగల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తోటగిరి యాదవ్ తోట గిరి యాదవ్ మాట్లాడుతూ టిఆర్ఎస్ తోనే తెలంగాణ రాష్ట్రం బాగుంటుంది కెసిఆర్ చేసిన ఎన్నో సేవా కార్యక్రమాలు సంక్షేమ పథకాల వల్ల ప్రజలు గుండె మీద చేయి వేసుకొని నిద్రపోతున్నారని కొనియాడారు



## ఇంటింటి ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్

వార్త మిర్రర్ అక్టోబర్ 24 కుత్బుల్లాపూర్ నియోజకవర్గం : మునుగోడు ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు చౌటుప్పల్ మండలంలోని చిన్న కొండూరు, డి నాగారం గ్రామాలలో మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ స్థానిక బీజేపీ నేతలతో కలిసి ఇంటింటికి తిరుగుతూ బీజేపీ అభ్యర్థి కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి తరపున ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రచారంలో ప్రజలందరికి కమలం పువ్వు ని ఇచ్చి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.



## మునుగోడు లో వచ్చేది కాంగ్రెస్

మర్రిగూడ అక్టోబర్ 24 వార్త మిర్రర్ : మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి పాల్వాయి స్రవంతి గెలుపుకోసం మర్రిగూడ మండలం వట్టిపల్లి,రాజపేట తండాలలో దేవరకొండ మాజీ ఎమ్మెల్యే బాలునాయక్ సూచన మేరకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. హాజరైన యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి కాలీద్, రాష్ట్ర నేత కొర్ర రాంసింగ్ నాయక్ .. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చేది కాంగ్రెస్ పాలన అని అయన తెలిపారు... అరవింద్,నర్సింహారెడ్డి,నర్సిరెడ్డి,వెంకట్ రెడ్డి, బిక్షాపతి గౌడ్,భగత్,గణేష్,అబ్బాస్,సల్మాన్ శంకర్,శివతదితరులు పాల్గొన్నారు



## మునుగోడు లో ఇంటింటి ప్రచారం చేస్తున్న ఆమనగల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తోటగిరి యాదవ్

### బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుత్తి బాలస్వామి

వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 24 :మునుగోడు నియోజకవర్గం నారయణపూర్ మండల్ జనగాం గ్రామంలో కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్ ఆదేశాల మేరకు కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపుకై ఇంటింటా ప్రచారంలో భాగంగా జనగాం, అరెగూడెం కాషాగూడెం, పూర్లాకుంట గ్రామాలలో సీపీఐ, సీపీఎం టీఆరెఎస్ పార్టీ నాయకులతో కలిసి ప్రచారం చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో అమనగల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట గిరియాదవ్ గారు, అమనగల్ రైతుబంధు సమితి అధ్యక్షులు నిట్ట నారాయణ గారు,వర్కింగ్ ప్రసిడెంట్ చుక్క నిరంజన్ గౌడ్, కౌన్సిలర్లు సోనా జైరామ్ నాయక్, రాధమ్మ వెంకటయ్య,డైరెక్టర్ రమేష్,నాయకులు గుత్తి బాలస్వామి, ఆలేటి నారాయణ,మాసూమ్,నరేందర్, రంజిత్, విక్రమ్, బాలస్వామి, వెంకటేష్, కుమార్, విజేందర్, స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.



## స్వర్ణకార సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సంతోష్ కుమార్ సన్మానం

సంస్థాన్ నారాయణపురం వార్త మిర్రర్ : గుడిమల్కాపురం గ్రామంలో ఇటీవల స్వర్ణకార సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన గుడిమల్కాపురం గ్రామవాసి కొండోజు సంతోష్ కుమార్ ని బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు వీరమల్ల కార్తీక్ గౌడ్ శాలువా తో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉడుగు నాగరాజ్ గౌడ్,సుర్వి కిషోర్ గౌడ్,నరేందర్,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## రైతు బంధు రైతు బీమా లాంటి పథకాలతో రైతన్నలకు అండగా నిలుస్తున్న కేసీఆర్ : టిఆర్ఎస్ నేత ర్యాకల శ్రీనివాస్



యాదాద్రి వార్త మిర్రర్ : తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన వ్యవసాయ సంక్షేమ పథకాల వల్ల సంతోషంగా ఉన్న రైతులు కేసీఆర్ పుణ్యమా అని రైతన్నలు గుండె మీద చేయి వేసుకొని ధైర్యంగా బతుకుతున్నారని అన్నారు మునుగోడు ఉప ఎన్నికల్లో రైతులంతా కేసీఆర్ వింటే ఉంటారని టిఆర్ఎస్ ఘన విజయం సాధిస్తుందని అన్నారు.



## శ్రీ లక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆమనగల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ నాలపురం శ్రీనివాస్‌రెడ్డి

ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 24 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మండల పరిధిలోని సాయి ఉశాస్వి మోటార్స్ అధినేత ఆమనగల్ మార్కెట్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులతో సాయి ఉశాస్వి మోటార్స్ లో శ్రీ లక్ష్మి దేవి పూజను నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసిన సాయి ఉశాస్వి మోటార్స్ అధినేత మరియు ఆమనగల్ మార్కెట్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమంలో సాయి ఉశాస్వి మోటార్స్ స్టాఫ్ పాల్గొన్నారు



## ఎమ్మెల్యే చల్లా ను కలిసిన మార్కెట్ పాలకవర్గం

పరకాల : వార్త మిర్రర్ : పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆత్మకూరు(గూడెప్పడ్) వ్యవసాయ మార్కెట్ పాలకవర్గం సోమవారం పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేశారు.పాలకవర్గానికి మరో ఆరు నెలల వ్యవసాయ మార్కెట్ పొడిగించినందుకు గాను ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలియచేశారు.మాపై ఉన్న నమ్మకాన్ని వమ్ముచేయకుండా మార్కెట్ అభివృద్ధి కి మరింత కృషిచేస్తామని పాలకవర్గాలు అన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ బొల్లెబోయిన రాధ రవి యాదవ్,వైస్ చైర్మన్ గజ్జి విష్ణు,కమిటీ సభ్యులు ఉన్నారు.



## డిజైర్ సొసైటీ లోని అనాధ పిల్లలకు దీపావళి పండుగ సందర్బంగా టపాసులను అందజేసిన ఎండిఆర్ ఫౌండేషన్ గౌరవ సలహాదారు ఎంపిఆర్

వార్త మిర్రర్ అక్టోబర్ 24 బొల్లారం సర్కిల్ : దీపావళి పండుగను పురస్కరించుకుని బొల్లారం లోని డిజైర్ సొసైటీ లో అనాధ పిల్లలకు ఎం డి ఆర్ ఫౌండేషన్ గౌరవ సలహాదారు ప్రిథ్వీరాజ్ అధ్వర్యంలో దీపావళి టపాసులను అందజేశారు. పండుగ సందర్బంగా అనాదలతో కలిసి ఆయన కాసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో ఎం డి ఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు మధు, ప్రవీణ్, హర్షద్, ప్రణీత్ మరిము ఎం డి ఆర్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రేపు కర్మన్ ఘాట్ ధ్యానాంజనేయ స్వామి ఆలయం మూసివేత




రంగారెడ్డి జిల్లా. హస్తినాపురం వార్త మిర్రర్ అక్టోబర్ 24. మంగళవారం సూర్యగ్రహణం కారణంగా ఈనెల 25న చంపాపేట డివిజన్ పరిధిలోని కర్మన్ ఘాట్ ధ్యానాంజనేయ స్వామి ప్రధాన ఆలయంతో పాటు ఉప ఆలయాలన్నీ మూసివేస్తామని ఆలయ ఈవో శ్రీనివాస్ శర్మ దీపావళి పర్వదినం సందర్భంగా సోమవారం భక్తులు యధావిధిగా స్వామి వారి ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు మంగళవారం ఉదయం 9 గంటలకు ఆలయ అర్చకులు సమక్షంలో స్వామివారికి అమ్మ వాళ్లకు అభిషేకాలు మహా నివేదన చేసి అనంతరము ఆలయాన్ని మూసివేస్తారన్నారు



## చెడుపై మంచి సాధించిన విజయమే దీపావళి పండుగ

సంస్థాన్ నారాయణపూర్, వార్త మిర్రర్ : చెడుపై మంచి సాధించిన విజయం దీపావళి పండుగ సందర్భంగా దీపావళి వేడుకలు. నారాయణపురం గ్రామంలో గ్రామ ప్రజలుఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి మహిళలు ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్నారులు బాణాసంచా కాలుస్తూ పండుగను ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు.

## దీపావళి శుభాకాంక్షలు తెలియజేసిన బిఎస్ఆర్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్‌రెడ్డి



కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 24 : కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలకు రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తూ టపాకాయలు కాల్చేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కొనియాడారు

# పేదలను గుర్తించి ఇండ్లు కట్టిస్తామని కీలక నిర్ణయం

### జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్
### పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా
### జిల్లా రైతు సమన్వయ కమిటీ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి



కడ్తాల్ వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 24 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కర్తాల్ మండలం జడ్పిటిసి దసరత్ నాయక్ మాట్లాడుతూ దిపావళి పర్వదినం సందర్భంగా నిరుపేదలకు ఇండ్ల సాయం కడ్తాల్ టిఆర్ఎస్ నేతల కీలక నిర్ణయం జడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్, పిఏసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్, జిల్లా రైతు సమన్వయ కమిటీ డైరెక్టర్ బాచిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి త్రిమూర్తుల నిర్ణయం జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ప్రారంభించి రెండో సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా ప్రతి రెండు నెలలకు ఒక ఇల్లు నిర్మాణం దీపావళి పర్వదినం సందర్భంగా గ్రామీణాభివృద్ధి స్టాండింగ్ కమిటీ జిల్లా సభ్యులు, కడ్తాల్ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్, ఉమ్మడి ఆమనగల్ పిఏసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, జిల్లా రైతు సమన్వయ సమితి కమిటీ డైరెక్టర్ బాచిరెడ్డి శ్రీనివాస్ రెడ్డిలు కీలక నిర్ణయం తీసుకున్నారు. నేటి నుండి మండలంలోని నిరుపేద కుటుంబాలను గుర్తించి వారికి 3 నెలల సమయంలో గృహ నిర్మాణం చేపట్టి ఇవ్వాలనే బృహత్తర నిర్ణయానికి శ్రీకారం చుట్టారు. జరుపుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ప్రారంభమై రెండో సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మండలంలోని పూర్తి స్థాయిలో నిరుపేద కుటుంబాన్ని గుర్తించి ఆ కుటుంబానికి గృహాన్ని నిర్మించాలన్న సంకల్పానికి తెర లేపింది. ట్రస్ట్ ప్రారంభించిన మొదటి సంవత్సరంలోనే కరోనా కష్టకాలంలో వేలాది కుటుంబాలను ఆదుకుంది. నిత్యావసర సరుకుల పంపిణీ నుండి కరోనా కిట్ల పంపిణీ వరకు ట్రస్ట్ సేవలందించింది. మండలంలో ఏ కారణం చేత మృతి చెందినా వారి కుటుంబానికి 5000 రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందిస్తుంది. మండల కేంద్రంలోని జడ్పిటిసి ఇంటి దగ్గర ప్రతిరోజు మధ్యాహ్నం మండల కేంద్రానికి వచ్చిన రైతులకు పేదవాళ్లకు భోజన వసితిని కల్పిస్తుంది. అందులో భాగంగానే కడ్తాల్ మండలంలోని ముదివెన్ గ్రామంలో నిరుపేదరాలైన శేడల యాదమ్మ ఇళ్ల నిర్మాణం కొరకై భూమి పూజ చేశారు. ఆమెకు రూపాయి ఖర్చు లేకుండా రెండు నెలల లోపల అంటే సంక్రాంతి లోపల ఇల్లు కట్టించి ఆఖరికి తాళం చేయి కూడా వారి అందిస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి , పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్, జిల్లా రైతు సమన్వయ కమిటీ డైరెక్టర్ బాచిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మండల అధ్యక్షుడు కంబాలపల్లి పరమేష్, మండల రైతు కోఆర్డినేటర్ జోగు వీరయ్య, ఎంపిటిసిలు లచ్చిరాం నాయక్, బొప్పిడి గోపాల్, ప్రియా రమేష్, బండి మంజుల చంద్రమౌళి, సర్పంచులు యాదయ్య, లక్ష్మీ నరసింహరెడ్డి, తులసి రామ్ నాయక్, రవీందర్ రెడ్డి, సులోచన సాయిలు, భాగ్యమ్మ జంగయ్య భారతమ్మ నరసింహ, లోకేష్, కృష్ణయ్య, కమ్లీ బిచ్య, ఉపసర్పంచులు వినోద్, శారద పాండు, వెంకటేష్, ముత్యాలు, శ్రీను నాయక్, నరేష్, నరసింహ, డైరెక్టర్లు లక్ష్మీ నరసింహ గౌడ్, లాయక్ అలీ, సేవ్య నాయక్, వెంకట్ రెడ్డి, వెంకటయ్య, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు నరసింహ, బాలకృష్ణ, జంగయ్య, శంకర్ నాయక్, వార్డు సభ్యులు హెచ్ ఆర్ మహేష్ సౌజన్య రాజు నాయక్, నారాయణరెడ్డి, జలీల్, లక్ష్మణ్ భీమన్ శ్రీను పర్వతాలు శ్రీను కృష్ణయ్య శంకరయ్య పెద్దయ్య కోట్య నాయక్, గ్రామ కమిటీ అధ్యక్షులు రాజు గౌడ్, పాండు, గోపాల్, అంజయ్య, శ్రీను, రాజు, జగన్, శాలువాచారి, అంజి నాయక్, బావోజి సోమ్లా నాయక్, రామచంద్రయ్య, యాదయ్య, నరసింహ, రాజు, సతీష్, రాములు, పెద్దయ్య, శ్రీను, నాయకులు లింగం, కృష్ణ శ్రీకాంత్ మహేష్ శివ రామకృష్ణ జైపాల్, యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## చేనేత కళాకారులు సృష్టికి మూలమైనటువంటి బట్టని అందించినటువంటి గొప్ప కళాకారులు



యాదాద్రి వార్త మిర్రర్ : దేవుళ్ళు కూడా రాజులు రాణులు ప్రజలు అందరూ కి కూడా రకరకాల కళాఖండాలతో నైపుణ్యంతో వస్త్రాలను బట్టలు అందించినటువంటి కళాకారులకు నేడు పూటకు కూడా కరువైంది. ఈ కళాకారులు కళా వృత్తి కూడా కనుమరుగయ్యే పరిపాలన లో భాగంగా కేంద్రం అనుసరిస్తున్న నూలు రంగులు మరియు రసాయనాలు మీద జిఎస్టి విధానంతో.. చేనేత వృత్తి అనుసరిస్తున్న టువంటి కార్మికులు మరి కుల బాంధవులు మరియు చేనేత ప్రేమకు అందరూ కూడా చేయాల్సిన అవసరం ఉంది ఈ పరిశ్రమలు కాపాడుకోవాల్సిన అవసరం ఉంది. చేనేతపై జీరో జిఎస్టి వచ్చే వరకు పోరాడుతాం ప్రధానమంత్రికి లేఖ రాద్దాం చేనేత కార్మికుల కళా వృత్తికి ఒక మచ్చుతునక మాత్రమే.

# అమెరికాలోని ఈ బీచ్ స్పెషాలిటీ ఏంటంటే..









ఎ 'నార్వేలోని నార్తర్న్ లైట్స్' ఆకాశంలోని అద్భుతమైతే.. ఫ్లోరిడా రాష్ట్రంలోని 'క్లియర్ వాటర్ బీచ్' భూమ్మీది మహాద్భుతంగా నిలుస్తుంది. కనుచూపు మేర నీలం, ఆకుపచ్చ వర్ణాల్లో మెరిసిపోతూ.. అక్కడి సముద్రతీరం అబ్బుర పరుస్తుంది. పాల నురగల్లాంటి అలలు.. నిశ్చలంగా సవ్వడి చేస్తుంటే, బీచ్ నిండా మెరిసే తెల్లటి ఇసుక.. పర్యాటకుల మనసులు దోచేస్తుంది. %అమెరికా, ఫ్లోరిడా రాష్ట్రంలోని టాంపా డౌన్‌టౌన్ నుంచి 40 కి.మీ. దూరంలో ఉంటుంది క్లియర్ వాటర్ బీచ్. టాంపా అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి 30 కి.మీ. ప్రయాణిస్తే ఈ బీచ్‌కు చేరుకోవచ్చు. ఫ్లోరిడా తీరంలో నాలుగు మైళ్ల దాకా బీచ్ అందాలు కనువిందు చేస్తాయి. ఇక్కడి ఇసుక తెల్లని మంచులా మృదువుగా ఉంటుంది. ఈ ఇసుకలో ఎంతసేపు ఆడినా.. అలసట అనిపించదు. సముద్రంలోని నీళ్లు.. నీలం, ఆకుపచ్చ వర్ణాల్లో ప్రకాశిస్తూ.. పర్యాటకుల మనసులను దోచేస్తాయి. ఆ నీటిలో మునకలేస్తూ ఉంటే.. సమయమే తెలియదు.

### సూర్యాస్తమయం చూడాల్సిందే

క్లియర్ వాటర్ బీచ్‌లోని మరో విశేషం.. ఇక్కడి సూర్యాస్తమయం. అప్పటిదాకా నీలం, ఆకుపచ్చ రంగుల్లో కనువిందు చేసే సముద్రం.. సాయంసంధ్యలో భానుడి కిరణాలు పడి స్వర్ణ వర్ణంలోకి మారిపోతుంది. ఆకాశంలోని మబ్బులు ఎరుపు, పసుపు రంగులమిళితమై అద్భుతంగా కనిపిస్తాయి. సూర్యోదయంలోనూ దాదాపు ఇలాంటి వాతావరణమే ఉంటుంది.

### ఆటలు.. అద్భుతాలు

ఇక్కడికి వచ్చేవారంతా సన్‌బాత్, స్విమ్మింగ్ చేస్తూ కాలాన్ని మరచిపోతారు. వాటర్ గేమ్స్‌కు ఈ బీచ్ పెట్టింది పేరు. పారా సెయిలింగ్, జెట్ స్కీలు, బోటు షికార్లు.. పర్యాటకులకు వినోదాన్ని పంచుతాయి. స్వచ్ఛమైన నీటిలో బోటు విహారంచేస్తూ డాల్ఫిన్లను చూడటం.. ఓ మంచి అనుభూతి. ఆక్వా మ్యూజియం, అలిగేటర్ %--% వైల్డ్‌లైఫ్ మ్యూజియంలోకి అడుగుపెడితే.. సముద్రజీవుల ప్రపంచమంతా కండ్ల ముందు కదలాడుతుంది.

### ర్యాంకుల పంట..

ర్యాంకింగ్‌ల ప్రకారం.. అమెరికాలోని టాప్-25 బీచ్‌లలో అత్యధికం ఫ్లోరిడాలోనే ఉన్నాయి. తర్వాత స్థానం హవాయిది. యునైటెడ్ స్టేట్స్‌లోని అత్యుత్తమ బీచ్‌లలో ప్రముఖమైంది.. క్లియర్ వాటర్ బీచ్. అంతేకాకుండా, 'ట్రిప్ అడ్వైజర్' ర్యాంకింగ్‌లలో ప్రపంచంలోని ఆరో ఉత్తమ బీచ్‌గానూ నిలిచింది. మేం టాంపాలో ఉన్నపుడు ఈ బీచ్‌ను సందర్శించాం. మాటలకు అందని అనుభూతులను మదిలో నింపుకొన్నాం. జీవిత పర్యంతం నెమరు వేసుకునే జ్ఞాపకాలతో వెనుదిరిగాం. సముద్ర దర్శనం ప్రతిసారీ కొత్తగానే అనిపిస్తుంది. ఓ కొత్త మిత్రుడితో సంభాషిస్తున్న భావన కలుగుతుంది. ఫ్లోరిడా బీచ్ నా సరికొత్త నేస్తం!

### విందులు.. వినోదాలు

ప్రపంచ పర్యాటకుల స్వర్గధామం.. క్లియర్ వాటర్ బీచ్. నిత్యం వేలసంఖ్యలో ఈ బీచ్‌ను సందర్శిస్తుంటారు. వారాంతాల్లోనైతే.. ఇసుకేస్తే రాలనంత జనంతో బీచ్ నిండిపోతుంది. అద్భుతమైన సముద్రం ఓవైపు, విందులు, వినోదాలు మరోవైపు.. ఈ బీచ్ పర్యటనను మరో స్థాయికి తీసుకెళ్తాయి. బీచ్ పక్కనే చాలా రెస్టారెంట్లు ఉన్నాయి. పసందైన వంటకాలతో పర్యాటకులను ఆహ్వానిస్తుంటాయి. షాపింగ్ ఇష్టపడేవారికైతే పండుగే! బీచ్ పొడవునా.. రకరకాల నగల షాపులు, బహుమతుల దుకాణాలు.. ఎన్నో కొలువుదీరి కనిపిస్తాయి. ఇక్కడి వీధి ప్రదర్శనలు, సంగీత కార్యక్రమాలు ప్రతి ఒక్కరినీ అలరిస్తాయి. స్థానిక కళాకారులు రూపొందించిన వస్తువులతో రాత్రిపూట ఏర్పాటు చేసే 'ఎగ్జిబిషన్' మరో విశేషం. ప్రతి వస్తువూ కొనాలని పించేలా ఉంటుంది.